మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 190 | శుక్రవారం 09 - 01 - 2026 | పేజీలు: 8 | వెల: 4

## మహిళలు భద్రతకు పటిష్ట చర్యలు



3లో..



## స్టార్టప్ యువతతో కృత్రిమ మేధపై చర్చ

- భారత స్టార్టప్‌లు ప్రపంచాన్ని మార్చుతున్నాయి : ప్రధాని మోదీ
- ఈఉకామర్స్ నుంచి వైద్య పరిశోధనల వరకు వినూత్న ఆవిష్కరణలు

మన గళం, న్యూఢిల్లీ : భారత స్టార్టప్ ప్రపంచానికి చెందిన యువతతో కృత్రిమ మేధపై చర్చించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ భేటీ ఎంతో మరిచిపోలేని, ఆలోచనాత్మకమైన అనుభవంగా నిలిచిందని ఆయన అన్నారు. భారత్ ఎలా కృత్రిమ మేధ రంగంలో ప్రపంచాన్ని ప్రభావితం చేస్తోందో, తమ దృష్టి, ఆవిష్కరణల గురించి యువ స్టార్టప్

2 లో..

## అమరావతిలో రెండో దశ భూ సమీకరణపై జగన్ తీవ్ర విమర్శలు

- తొలి దశ భూములే అభివృద్ధి చేయకుండా మళ్లీ భూసేకరణ పిచ్చి పని
- రైతులను మోసం చేస్తోంది ప్రభుత్వం : వైఎస్ జగన్

మన గళం, తాడేపల్లి :

అమరావతి రాజధానిలో రెండో దశ భూ సమీకరణ చేపట్టాలన్న ప్రభుత్వ ఆలోచనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తొలి దశలో సేకరించిన భూములనే ఇప్పటివరకు అభివృద్ధి చేయకుండా, మరోసారి భూములు తీసుకోవడం పూర్తిగా అవివేకమని ఆయన వ్యాఖ్యానించారు. గురువారం తాడేపల్లిలో జాతీయ మీడియాతో మాట్లాడిన సందర్భంగా జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీరుపై జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజధాని కోసం తొలి దశలోనే యాభై వేల ఎకరాల భూములు రైతుల నుంచి తీసుకున్నారని గుర్తు చేశారు. ఆ భూముల్లో రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికే లక్ష కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా చంద్రబాబే చెప్పారని తెలిపారు. అయితే ఆ డబ్బు ఎక్కడి నుంచి, ఎప్పుడు వస్తుందన్న అంశంపై ఇప్పటికీ స్పష్టత లేదని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని జగన్ ఆరోపించారు. తొలి దశలో భూములు ఇచ్చిన రైతులు ఇప్పటికీ తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశ పేరుతో మరో యాభై వేల ఎకరాలు



సేకరించడం అన్యాయమని మండిపడ్డారు. మొత్తం లక్ష ఎకరాల భూమి అభివృద్ధికి కనీసం రెండు లక్షల కోట్ల రూపాయలు అవసరమవు తాయని జగన్ పేర్కొన్నారు. అంత భారీ మొత్తాన్ని ప్రభుత్వం ఎక్కడి నుంచి సమకూరుస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది అభివృద్ధి కోసం కాదని, కేవలం చంద్రబాబు మరియు ఆయన బినామీలు దోచుకునేందుకే జరుగుతున్న భూసేకరణ అని ఘాటుగా ఆరోపించారు. రాజధాని అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, వారి భవితవ్యాన్ని

2 లో..

## ముండ్రా పోర్టులో చారిత్రక ఘట్టం



- దేశంలో తొలిసారి పూర్తిగా లోడ్‌తో భారీ క్రూడ్ నౌకకు నిలయం
- భారత సముద్రఉఇంధన మౌలిక వసతుల్లో కీలక మైలురాయి

మన గళం, గుజరాత్ : భారత సముద్ర, ఇంధన మౌలిక వసతుల రంగంలో చారిత్రక మైలురాయిగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో దేశంలోనే తొలిసారిగా పూర్తిగా లోడ్‌తో వచ్చిన అతి భారీ క్రూడ్ ఆయిల్ నౌక విజయవంతంగా నిలయం చేరింది. ఈ ఘనతను అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ సాధించింది. ఈ నౌక 'వెరీ లార్జ్ క్రూడ్ క్యారియర్ల వర్గానికి చెందినది. దాదాపు నాలుగు ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంతో ఉన్న ఈ భారీ నౌకను సురక్షతంగా నిలయం చేర్చడం దేశ సముద్ర రవాణా సామర్థ్యాన్ని మరో స్థాయికి తీసుకెళ్లినట్లైంది. ఇంత భారీ నౌకను పూర్తిగా లోడ్‌తో స్వీకరించే

2 లో..

## రైతుల సంక్షమానికి ప్రాధాన్యం



- భరోసా కల్పించేందుకే రాజముద్రతో పాస్ పుస్తకాలు
- గత వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదు
- రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించిన జగన్
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

మనగళం, నంద్యాల : రైతుల సంక్షమానికి కూటమి సర్కార్ ప్రాధాన్యతనిస్తుందని, భూమిపై రైతుకు భరోసా కల్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ రాజముద్రణతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. గత వైసీపీ పాలనలో ఫొటోల పిచ్చితో రైతులను ఆగం చేశారని, వైఎస్ జగన్ ఫొటోలతో పాస్ పుస్తకాలు అందజేసి అన్నదాతలను ఆందోళనకు గురిచేశారన్నారు. నంద్యాల జిల్లా

2 లో..

## కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో మాక్ పార్లమెంట్



- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతామాధురి ఆధ్వర్యంలో కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్


మనగళం, కర్నూలు సిటీ : భారత రాజ్యాంగంపై కాంగ్రెస్, ఇండియా కూటమికి అవగాహన లేక పార్లమెంట్ లో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. బీజేపీ, మిత్రపక్షలు అయిన ఎన్డీఏ కూటమిపై అసత్యారోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా ఓట్ చోరి అంటూ ప్రజల ను నమ్మించాలి అని చుస్తునారు కాంగ్రెస్, ఇండియా కూటమి

2 లో..

## ప్రాయోజిత పథకాలు పటిష్టంగా అమలు చేయాలి

- ఇరవై సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

మనగళం, నంద్యాల : స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్య సాధన దిశగా కేంద్ర ప్రాయోజిత పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా, సమర్థవంతంగా అమలు చేయాలని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టోరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 20 పాయింట్ ఫార్ములా అమలుపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, డీఆర్ఓ రాము నాయక్, సీపీఓ ఓబులేసు, తదితర జిల్లా అధికారులతో సంక్షమ పథకాల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ లంకా దినక ర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం "వీబీఉజీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్)" కార్యక్రమాన్ని ఏప్రిల్ 1 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కొత్త విధానంలో లేబర్, మెటీరియల్, పరిపాలనా వ్యయాలను కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులతో భరిస్తుందన్నారు. దీని ద్వారా ఉపాధి హామీ పనిదినాలను 100 నుంచి 120 రోజుల వరకు పెంచడం జరుగుతుందని, ఇది మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడడంతో పాటు స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు దోహదపడుతుందన్నారు.




వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో భాగంగా జననీ సురక్ష యోజన కింద గర్భిణీలకు అందుతున్న సేవలు, నగదు సహాయంపై వివరాలు తెలుసు కున్నారు. సున్నిపెంట

2 లో..

## కోర్టులకు బాంబు బెదిరింపులు

- అనంతపురం, చిత్తూరు, ఏలూరులో హై అలర్ట్
- ఈ-మెయిల్ ద్వారా బెదిరింపులు.. తనిఖీలు ముమ్మరం

మన గళం, అనంతపురం : రాష్ట్రంలోని అనంతపురం, చిత్తూరు, ఏలూరు కోర్టులకు బాంబు బెదిరి ంపులు రావడం కలకలం రేపింది. ఈ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చినట్లు సమాచారం అందడంతో కోర్టు సిబ్బంది వెంటనే



2 లో..

# స్టార్టప్ యువతతో కృత్రిమ మేధపై చర్చ



వ్యవస్థాపకులు వివరించినట్లు ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టార్టప్ యువత ఈఉకామర్స్, మార్కెటింగ్, ఇంజినీరింగ్ అనుకరణలు, పదార్థ పరిశోధన, ఆరోగ్య సంరక్షణ, వైద్య పరిశోధన వంటి విభిన్న రంగాల్లో కృత్రిమ మేధను వినియోగిస్తూ చేస్తున్న కృషిని ప్రధాని ప్రశంసించారు. ఈ రంగాల్లో భారతీయ స్టార్టప్‌లు సాధిస్తున్న పురోగతి దేశానికి గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. వినూత్న ఆలోచనలతో యువత ముందుకు రావడం వల్లే భారత్ ప్రపంచ స్థాయిలో సాంకేతిక రంగంలో కీలక స్థానాన్ని సంపాదిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. స్టార్టప్‌లు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని, భవిష్యత్తులో కృత్రిమ మేధ రంగంలో భారత్ మరింత ముందుకు వెళ్లే సామర్థ్యం కలిగి ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. యువత ఆలోచనలు, పరిశోధనలు, ఆవిష్కరణలే భారత భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయని ప్రధాని స్పష్టం చేశారు. కృత్రిమ మేధ రంగంలో భారత స్టార్టప్‌లు ప్రపంచానికి దిశానిర్దేశం చేసే స్థాయికి చేరుతున్నాయని ఆయన అన్నారు.

# ముంద్రా పోర్టులో చారిత్రక ఘట్టం

సౌకర్యం భారత్‌లో ఇదే తొలిసారి కావడం విశేషం. ముంద్రా పోర్టు వద్ద ఆధునిక మౌలిక వసతులు, లోతైన నౌకాశ్రయ సామర్థ్యం ఉండటం వల్లే ఈ చారిత్రక విజయం సాధ్యమైందని అధికారులు తెలిపారు. భారీ క్రూడ్ నౌకల రాకతో దేశ ఇంధన దిగుమతులు మరింత సమర్థవంతంగా నిర్వహించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ విజయంతో భారత్ ప్రపంచ స్థాయి సముద్ర వాణిజ్య, ఇంధన రవాణా హబ్‌గా ఎదగడంలో మరో అడుగు ముందుకు వేసినట్లయ్యిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముంద్రా పోర్టు సామర్థ్యం పెరగడం దేశ ఆర్థిక వృద్ధికి కూడా కీలకంగా నిలవనుందని వారు చెబుతున్నారు.

# కోర్టులకు బాంబు బెదిరింపులు

పోలీసులకు సమాచారం ఇచ్చారు. భద్రతా కారణాలతో కోర్టుల్లో ఉన్న న్యాయవాదులు, కక్షదారులను బయటకు పంపించి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ-మెయిల్ ద్వారా వచ్చిన బెదిరింపు లేఖలను న్యాయాధికారులు పోలీసులకు అందజేశారు. అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు ఈ విషయాన్ని ధృవీకరించారు. కోర్టు ఆవరణలో ఆత్మాహుతి దాడులు చేస్తామని గుర్తుతెలియని వ్యక్తులు ఈ-మెయిల్‌లో బెదిరించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. అనంతపురం కోర్టు సమీపంలో ఉన్న టూటౌన్, గ్రామీణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల నుంచి సీఐలు, ఎస్సైలు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కోర్టు ప్రాంగణాన్ని పూర్తిగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు అనుమానాస్పద వస్తువులు ఏవీ లభించలేదని అధికారులు తెలిపారు. మరోవైపు చిత్తూరు జిల్లాలోని ఇతర కోర్టుల్లోనూ అప్రమత్తత చర్యలు చేపట్టారు. అన్ని కోర్టు సముదాయాల్లో భద్రత పెంచి, ప్రవేశాల వద్ద తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఈ-మెయిల్ పంపిన వారి ఆచూకీ గుర్తించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించింది. ప్రజలు భయాందోళనలకు లోనుకాకుండా, అధికారులకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# అమరావతిలో రెండో దశ భూ సమీకరణపై జగన్ తీవ్ర విమర్శలు

అంధకారంలోకి నెట్టుతున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు న్యాయం చేయాలని, భూ సమీకరణ పేరుతో జరుగుతున్న చర్యలను ప్రభుత్వం ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.



# రైతుల సంక్షమానికి ప్రాధాన్యం

నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రెవెన్యూ వ్యవస్థను ప్రక్షళన బాట పట్టించి, రాజముద్రణతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నారన్నారు. ఏడాదిలోనే రెవెన్యూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో రైతులకు చేసిందేమీ లేదన్నారు. భూముల రీసర్వే పేరుతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించారని విమర్శించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ భూముల హద్దురాళ్లపై కూడా జగన్ ఫొటోలు ముద్రించి పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. రాష్ట్రంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాలో 51,017 రాజముద్రణతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని వివరించారు. కొత్త పాస్ పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రణతో పాటు క్యూ ఆర్ కోడ్ తో భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఆధునిక సాంకేతికతతో చంద్రబాబు ప్రభుత్వం ముద్రించడం జరిగిందన్నారు. రైతులు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేస్తే ఉచితంగా సరిదిద్దుతూ కొత్త పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కార్యక్రమంలో




మిడ్తూరు తహసీల్దార్ టీ. శ్రీనివాసులు డిప్యూటీ ఎంపీడీఓ సురేష్, , వీఆర్ఓ ప్రసాదరావు, టీడీపీ సీనియర్ నాయకులు చెరుకుచెర్ల రఘురామయ్య, తిమ్మాపురం టీడీపీ నాయకులు శ్రీనివాస రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, మిడ్తూరు భగీరథ రెడ్డి, జలకనూరు స్వామిరెడ్డి, శేషిరెడ్డి, కొనేటమ్మ పల్లె రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాయోజిత పథకాలు పటిష్టంగా అమలు చేయాలి

ప్రాంతంలో గిరిజనుల సంఖ్య అధికంగా ఉండటంతో అక్కడి సీహెచ్సీలో గైనకాలజిస్టు నియామకానికి చర్యలు తీసుకుంటామని, ఈ అంశాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రితో చర్చిస్తామని తెలిపారు. విద్యా శాఖకు సంబంధించి పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధికి వివిధ దశల్లో మంజూరైన నిధులను మార్చి 31 నాటికి పూర్తిగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర శిక్ష ద్వారా జిల్లాలో 1.39 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద ఎస్సీ, బీసీ కాలనీల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, మూల జలాశయం నుంచి చివరి ఇంటి వరకు నీటి మ్యాపింగ్ సక్రమంగా నిర్వహించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకంలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు నమోదు కావడాన్ని అభినందిస్తూ, బ్యాంకర్లు లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. మెప్మా మహిళా సంఘాల ద్వారా పథకంపై విస్తృత అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి హామీ పనుల ద్వారా ప్రతి గ్రామంలో ఉత్పాదక ఆస్తుల సృష్టిపై దృష్టి సారించాలని, కేటాయించిన బడ్జెట్‌ను మార్చి 31లోగా పూర్తిగా వినియోగించాలని డ్వామా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.




ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ కార్డులు, పీఎం సూర్య ఘర్ వంటి పథకాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్య శాఖకు సంబంధించి పూర్తిస్థాయి సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలని సూచించారు.

# కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో మాక్ పార్లమెంట్

ప్రతినిధులు. ఈనేపథ్యంలో కాంగ్రెస్, ఇండియా కూటమి అసత్యాలను వివరిస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ అవగాహన కార్యక్రమలు నిర్వహిస్తుంది. ఈ మేరకు గురువారం కర్నూలు లో ఉన్న కేవీ సుబ్బారెడ్డి కాలేజీ నందు విద్యార్థులచే మాక్ పార్లమెంట్ నిర్వహించి విద్యార్థుల కు అవగాహన కల్పించారు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతామాధురి. కార్యక్రమనికి ముఖ్య అథితులుగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, కేవీ సుబ్బారెడ్డి విద్య సంస్థల అధినేత డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి పాల్గొని విద్యార్థుల కు పార్లమెంట్ పై అవగాహన కల్పించారు. ప్రతిపక్ష పార్టీల అసత్యారోపణలను వివరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, పాణ్యం అసంబ్లీ కన్వీనర్ మద్దిలేటి రెడ్డి, బీజేపీ నాయకులు ప్రవీణ్, యువ మోర్చా నాయకులు, మహిళా నాయకులు కావ్య శ్రీ, సుమలత, మాధవీలత, ఎస్సీ మోర్చా నాయకులు ప్రవీణ్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీలో సమ్మె మేఘాలు

**- అద్దె బస్సుల యజమానుల సమ్మె హెచ్చరిక - ఈ నెల 12 నుంచి బస్సులు నిలిపివేతకు సంకేతాలు**








మన గళం, అమరావతి : ఏపీఎస్ ఆర్టీసీలో సమ్మె వాతావరణం నెలకొంది. అద్దె బస్సుల యజమానులు సమ్మె సైరన్ మోగించారు. తమకు చెల్లిస్తున్న అద్దెను పెంచాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 12వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అద్దె బస్సులను నిలిపివేయనున్నట్లు హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. స్త్రీశక్తి పథకం అమలు తర్వాత బస్సుల్లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగిందని అద్దె బస్సుల యజమానులు పేర్కొంటున్నారు. అధిక రద్దీ కారణంగా బస్సుల నిర్వహణపై అదనపు భారం పడుతోందని, సిబ్బంది, మరమ్మతులు, టైర్లు వంటి ఖర్చులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుత అద్దె సరిపోవడం లేదని వారు వాపోతున్నారు. ఇంధన ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో భారీ నష్టాలు ఎదురవుతున్నాయని యజమానుల సంఘాలు వెల్లడించాయి. ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు ఆర్టీసీ యాజమాన్యంతో చర్చలు జరిపినా స్పష్టమైన పరిష్కారం లభించలేదని తెలిపాయి. యాజమాన్యం నెలకు అదనంగా రూ.5,200 పెంచేందుకు ముందుకు వచ్చినప్పటికీ, ఈ పెంపు చాలా స్వల్పమని యజమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకుని అద్దెను గణనీయంగా పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగుతున్నట్లు అద్దె బస్సుల యజమానుల సంఘాలు స్పష్టం చేశాయి. చర్చలకు ప్రభుత్వం లేదా ఆర్టీసీ యాజమాన్యం ముందుకు రాకపోతే 12వ తేదీ నుంచి అద్దె బస్సుల సేవలు నిలిచిపోతాయని

# మహిళలు భద్రతకు పటిష్ట చర్యలు

– సైబర్ నేరాలు, రహదారి భద్రతపై అవగాహన ఉండాలి







మనగళం, కర్నూలు క్రైం : మహిళల భద్రకు పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు సైబర్ నేరాలు, రహదారి భద్రతపై ప్రజలను చైతన్య పరుస్తున్నారు. శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై , మహిళల పై జరిగే నేరాలు, రహదారి భద్రత,హెల్మెట్ వాడకం, సైబర్ నేరాల గురించి పాఠశాలలు, కళాశాల విద్యార్దులకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శక్తి టీం బృందాలు మహిళలకు, బాలికలకు పాఠశాల, కళాశాలలో విద్యార్థినిలకు శక్తి యాప్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, ఈవ్ టీజింగ్ లపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ప్రేమ పేరుతో మోసాలు , మహిళలపై జరిగే నేరాలు, చట్టాల పై అవగాహన కల్పించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలలో శక్తి టీం బృందాలు జన సంచారం ఉన్న ప్రాంతాలతో పాటు, పలు పాఠశాలల్లో విద్యార్థులకు డయల్ 112, డయల్ 100,1098, 1930, శక్తి యాప్ , మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు. ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల సేవించడం చూసినా విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలని సూచించారు.

# బాలికల హాస్టల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు





మనగళం, కర్నూలు సిటీ : జాతీయ యువ దినోత్సవాలలో భాగంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం కర్నూలు బి. క్యాంపులోని సోషల్ వెల్ఫేర్ కళాశాల బాలికల హాస్టల్స్ నందు డ్రగ్స్ రహిత భారతదేశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ విద్యార్థులు భావి భారత పౌరులని, ఎటువంటి చెడు అలవాట్లకు లోను కాకూడదని సూచించారు. అలాగే వివేకానంద స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు ఎలా నాశనం అవుతుందో వివరించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితంపై మాత్రమే కాకుండా కుటుంబాలు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. బాల్య వివాహాలు సమాజానికి శాపమని బాలికల ఆరోగ్యము, విద్య, స్వాతంత్రం పై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల్య వివాహాల నివారణకు విద్యార్థులే మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞను బాలికల తో చేయించారు. కర్నూలు వివేకానంద అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరేష్ మాట్లాడుతూ వివేకానందుని జీవితము యువతకు ఆదర్శప్రాయం అని చెప్పారు. పిల్లలకు చట్టపరమైన సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. సదస్సులో జిల్లా బాలల రక్షణ అధికారులు , హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్స్ రజని, బెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా, మేధా, ప్రతిభ పోటీలు



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా యువజన సంక్షమ శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా, మేధా ప్రతిభా పోటీలు శ్రీ రామకృష్ణ పిజీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వివేకానంద సందేశాలను స్ఫూర్తి గా తీసుకుని ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. రామకృష్ణ విద్యా సంస్థ ల చైర్మన్ రామకృష్ణ రెడ్డి ప్రసంగిస్తూ యువతలో నైపుణ్యాభివృద్ధి, విజ్ఞానం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఇటువంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని, యువత డ్రగ్స్, ఆల్కహాల్, పొగాకు, గుట్కా వంటి చెడు వ్యాసనాలకు ఆకర్షతులు కాకూడదని సూచించారు. సెట్కూరు సీఈఓ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ మై భారత్ పోర్టల్ లో ఉంచిన డ్రాఫ్ట్ నేషనల్ యూత్ పాలసీ ని పరిశీలించి యువత, మేధావులు, స్వచ్ఛంద సేవాసంస్థలు, యువజన సంఘాల సభ్యులు తమ సూచనలు, సలహాలు సెట్కూరు కార్యాలయ మెయిల్ కు పంపాలని తెలిపారు. వక్తృత్వ పోటీల విజేతలు డి.జయలక్ష్మ, డి.దివ్య, వై. వర్షిత, వ్యాస రచన పోటీల్లో వి.శ్రావణి, బి.ప్రణతి, డి.కౌసర్, డిబేట్ లో రేవతి ప్రణవ సాయి, తేజదీప్ కుమార్, రవికిరణ్, క్విజ్ లో ఉషారాణి గ్రూప్, మైథిలి, గ్రూప్ లో అశ్విత గ్రూప్ ప్రతిభ చాటారు. వీరికి జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాలు బహుకరించారు. కార్యక్రమం లో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి రాజు, బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లలిత, గణేష్ కమ్యూనిటీ ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణ, మాజీ జెడ్పీ సభ్యురాలు నారాయణమ్మ, గణేష్ కమిటీ సభ్యులు శంకర్, న్యాయవాది రామచంద్రుడు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆలూరు వైకుంఠం జ్యోతి



( ఆలూరు మనగళం ): ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి గురువారం కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, తనయుడు యువనేత సాయి దినేష్, మరియు టీటీడీ బోర్డు సభ్యుడు దివాకర్ రెడ్డి, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శారదా, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులకు క్రీడా పోటీలు

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సచివాలయాల సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఆయన ఇండోర్ స్టేడియం, ఎగ్జిబిషన్ గ్రౌండ్లను పరిశీలించారు. ఆటలకు అవసరమైన ఏర్పాట్లు, టాయిలెట్లు, తాగునీరు, లైటింగ్ వంటి ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు రోజూ ఎదుర్కొనే పనిభారం, బాధ్యతల ఒత్తిడిని తగ్గించే దిశగా క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెలవు దినాలైన శని, ఆదివారాల్లో అన్ని విభాగాల మున్సిపల్ ఉద్యోగులతో పాటు సచివాలయాల సిబ్బందికి ఇండోర్ స్టేడియంలో ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పురుషుల కోసం క్రికెట్, షటిల్, వాలీబాల్, క్యారమ్స్, చెస్ వంటి ఐదు రకాల పోటీలు, మహిళల కోసం టెన్నికాయిట్, త్రో బాల్, 100 మీటర్ల రన్నింగ్ రేస్, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, షటిల్, రంగోలి వంటి ఏడు రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న సంక్రాంతి పండుగ పండుగ నాడు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని, 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ తరహా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఉద్యోగుల్లో మానసిక ఉద్రిక్తత తగ్గి, శారీరక చురుకుదనం పెరుగుతోందన్నారు. విభాగాల మధ్య సమన్వయం పెరగడంతో పాటు, సహోద్యోగుల మధ్య పరస్పర అవగాహన, సహకార భావం బలపడుతోందని, ఇది కార్యాలయ వాతావరణాన్ని సానుకూలంగా మార్చి, పని పట్ల నిబద్ధతను పెంచుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, సచివాలయ సిబ్బంది ఉప్పరి నవీన్, కావ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలో అంబేద్కర్ భవనం నందు గురువారం మాదిగ కుటుంబాల మేళా ఘనంగా జరిగింది. ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు వేల్పుల గోపాల్, కాశపోగు గిడ్డన్న, వనుములయ్య, పల్లెనాగరాజు, తిరుపాలు, అమల్ నాథ్, పుణ్యశేషుడు, భాస్కర్, దేవదాసు తదితరులలు పాల్గొన్నారు.

## 5 స్టాక్స్‌తో రూ. 4 కోట్లు..! ఉద్యోగంతో పన్లేదిక..

ముంబై ఉ 08-01-2026 మనగళం, షేర్ మార్కెట్ అంటే చాలామందికి నష్టాల భయమే ముందుగా గుర్తుకు వస్తుంది. అయితే సరైన అవగాహనతో, దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడి పెడితే లక్ష రూపాయల నుంచే కోట్లు సంపాదించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. షేర్ మార్కెట్‌లో 90 శాతం మంది నష్టపోవడానికి ప్రధాన కారణాలు ట్రేడింగ్, ఇన్వెస్టింగ్ మధ్య తేడా తెలియకపోవడం, భావోద్వేగాలకు లోనవడం, సరైన ప్రణాళిక లేకపోవడమేనని వారు విశ్లేషిస్తున్నారు. బిజినెస్ నిపుణుడు గణేష్ కుమార్ అట్లూరి మాట్లాడుతూ, షేర్ మార్కెట్ అంటే వ్యాపారంపై వ్యాపారం చేయడమని, కంపెనీల వ్యాపార నమూనాను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. చాలామంది దీర్ఘకాలిక పెట్టుబడి ఉద్దేశంతో మార్కెట్‌లోకి వచ్చి, కొద్దికాలానికే రోజువారీ లావాదేవీలకు మారి నష్టాలు చవిచూస్తున్నారని వివరించారు. దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టినవారే నిజమైన సంపదను సృష్టించుకుంటారని, ప్రముఖ పెట్టుబడిదారులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తల ఆస్తులు పరిశీలిస్తే ఇదే స్పష్టమవుతుందని అన్నారు. 20 నుంచి 30 సంవత్సరాల క్రితం తక్కువ ధరకు కొనుగోలు చేసిన షేర్లను అట్టిపెట్టుకోవడం ద్వారానే వారు కోటీశ్వరులుగా మారారని చెప్పారు. ఒకప్పుడు తక్కువ ధరలో ఉన్న బ్యాంకింగ్, సమాచార సాంకేతికత, వినియోగ వస్తువుల రంగాలకు చెందిన పెద్ద కంపెనీల షేర్లు కాలక్రమేణా భారీగా పెరిగిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. షేర్ కొనుగోలు చేసే ముందు ఆ కంపెనీ పనిచేసే రంగం, భవిష్యత్తు వృద్ధి అవకాశాలు, ఆర్థిక స్థితిని పరిశీలించాలన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్, మౌలిక రంగాలు వంటి విస్తృత రంగాల్లో దీర్ఘకాలంలో వృద్ధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. కోవిడ్ సమయంలో తన కుమార్తె డీమ్యాట్ ఖాతాలో ఉన్న రూ. 2.75 లక్షల విలువైన మంచి షేర్లను భయంతో అమ్మేశామని, అవే షేర్లు ఇప్పుడు రూ. 75 లక్షల విలువకు చేరుకున్నాయని ఆయన ఉదాహరణగా తెలిపారు. మంచి కంపెనీల షేర్లు కొనుగోలు చేసిన తర్వాత తాత్కాలిక ఒడిదుడుకులకు భయపడకుండా ఓపికగా కొనసాగితే తలరాతే మారే స్థాయిలో సంపద సృష్టించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు

# రెవెన్యూ సమస్యలకు పరిష్కారం చూపాలి

– కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన నాణ్యత కలిగిన పరిష్కారాన్ని చూపించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు డివిజన్ లో రెవెన్యూ క్లినిక్, రెవెన్యూ స్పెషల్ క్యాంప్ ల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం, ఇనాశీ, చుక్కల భూములు, రీ సర్వే ప్రక్రియ తదితర అంశాలపై ఆర్డీవో, తహసీల్దార్ లు, రెవెన్యూ సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిగిలిన శాఖలతో పోలిస్తే రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తాయని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైతుల భూ సమస్యలు, చిన్న చిన్న సాంకేతిక కారణాలతో రిజిస్టర్ చేసిన భూములు ఇనాం భూములుగా చూపబడటం, అలాగే నిషేధిత జాబితా (22–ఏ)లో పొరపాటున చేర్చబడటం వంటి సమస్యలు జిల్లాలో అధికంగా ఉండి, పరిష్కారం కాకుండా నిలిచిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల రైతుల పిల్లల చదువులు, వివాహాలు వంటి కుటుంబ అవసరాలు ఆలస్యం అవుతున్నాయని, ఇది ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ సమస్యలన్నింటిని సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ క్లినిక్ లు, స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం నెల రోజుల వ్యవధిలో ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలు సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చిన అర్జీలకు వెంటనే నోటీస్ లు ఇచ్చి నిర్దేశిత గడువులోపు వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు. పత్తికొండ డివిజన్ లో రెవెన్యూ క్లినిక్, రెవెన్యూ స్పెషల్ క్యాంప్ ల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం పై నిర్వహించిన సమావేశంలో అర్జీలను పరిశీలించి, వాటికి సంబంధించిన రికార్డులను వెరిఫై చేసి దాదాపుగా 688 అర్జీలను పరిష్కరించడం జరిగిందన్నారు. పరిష్కారం చేసిన అర్జీలకు 2, 3 రోజులలో ఉత్తర్వులు ఇచ్చే విధంగా ఆర్డీఓ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా జీరో ఖాతా, జీరో సర్వే నంబర్ మరియు జీరో ఎక్స్‌టెంట్ వంటి సమస్యలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో భాగంగా రైతులు మ్యుటేషన్ లాంటి సర్వీస్ లకు దరఖాస్తు చేసుకున్న తర్వాత వీఆర్ఓ లు రైతులకు ముందుగా నోటీసులు ఇవ్వడం లేదని, ఫీల్డ్ విజిట్ కి వెళ్లి ఎంక్వయిరీ చేయకుండా సర్వీస్ లను క్లోజ్ చేయడం, ఎంక్వైరీ పూర్తి చేసిన తర్వాత రైతులకు నివేదిక ఇవ్వడం లేదని, డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని, ఈ ఆరోపణలు నిజం అని రుజువైతే కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రెవెన్యూ క్లినిక్, రెవెన్యూ స్పెషల్ క్యాంప్ ల ద్వారా ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీని క్షుణంగా పరిశీలించి ప్రజలకు న్యాయమైన సేవలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీ ల్దార్ లను ఆదేశించారు. అనంతరం అర్జీల వెరిఫికేషన్ పై జేసీ తహసీల్దార్లతో సమీక్షంచారు. సమావేశంలో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు డివిజన్ పరిధిలోని తహసీల్దార్ లు, సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలి






– మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

మనగళం, కర్నూలు సిటీ : విద్యార్థి దశ నుండే విద్యార్థులు సాహిత్యం, కళారంగాలపై అవగాహన ఆసక్తి పెంచుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక బి క్యాంప్ నందు ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నందు 21వ శతాబ్దం మహిళ సాహిత్యం– సమాలోచన అన్న అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సును ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరాల వారిలో సాహిత్యం పట్ల ఆసక్తి తగ్గుతుందన్నారు. సాహిత్యం, కళలు మన సంస్కృతి సంప్రదాయంలో భాగమని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే వీటి పట్ల ఆసక్తిని పెంచుకుంటూ, దురాలవాటుకు లోను కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకోవాలని కోరారు. ప్రస్తుత సమాజంలో యువత మరి సున్నిత మనస్కులుగా మారుతున్నారని తెలిపారు. ప్రతి చిన్న విషయానికి కూడా విడాకులు తీసుకునే సంస్కృతి పెరుగుతుందని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. కొత్తగా పెళ్లైన వారు ఒకరి మీద ఒకరు ఆధిపత్య ధోరణితో కాకుండా ఒకరినొకరు అర్థం చేసుకునే విధంగా ముందుకు పోతే జీవితం సాఫీగా కొనసాగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు సామాన్య విద్యతో పాటు, సాంకేతిక విద్యను కూడా నేర్చుకోవాలని సూచించారు. సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రిగా టీజీ భరత్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల యువతకు మంచి మంచి అవకాశాలు వస్తాయన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఈ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి తాము ఎంతగానో కృషి చేశామని గుర్తు చేశారు. ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా తాము కాపాడి కాలేజీ నిర్మాణానికి సహకరించినట్టు ఆయన తెలిపారు. కాలేజీలో విద్యార్థులు సిబ్బంది తాగునీటి అవసరాలకి మినరల్ వాటర్ ప్లాంటను ఏర్పాటు చేస్తామని టీజీ వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వెంకట బసవరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా శాంతి చంద్రశేఖర్ కల్కూర, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటును వేగవంతం చేయాలి

– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్





మనగళం, కర్నూలు సిటీ : ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఆంధ్రప్రదేశ్ సచివాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్ల తో చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ...175 నియోజక వర్గాలలో ఏర్పాటు చేయతలపెట్టిన ఎం.ఎస్ఎం.ఈ పార్కుల ఏర్పాటు లో భాగంగా ఇంకా మిగిలిన 75 నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కులకు స్థలాలు ఏర్పాట్లు చేయాలని , ఈ మధ్య జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం చేయవలసిన డీ.ఐ.ఈ.పీ.సీ.( డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ) సమావేశాల నిర్వహణ కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల తో ఎమ్ ఎస్ ఎం ఇ ల స్థల సేకరణల విషయాలపై చర్చిస్తూ వారికి ఉన్న సమస్యలపై చర్చించి వాటికి తగు సూచనలు జారీ చేశారు.అన్ని సమస్యలు పరిష్కరించి వీలైనంత త్వరగా స్థలాలు ఏర్పాటు చేయటానికి అన్ని చర్యలు తీసుకోవాలని , పాజిటివ్ పబ్లిక్ పెర్ఫార్మెన్స్ లో వెనుకబడిన జిల్లాలు జాగ్రత్తగా సమీక్షించుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఎం ఎస్ ఎం ఈ పార్క్ లకు స్థల సేకరణ గురించి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , జి.ఎమ్ ఇండస్ట్రీస్ జవహర్ బాబు , హెచ్.ఎన్.ఎన్.ఎస్. ఎస్ఈ పాండు రంగయ్య ,జెడ్ ఎమ్ ఏపి ఐ ఐ సి, డిపిఓ భాస్కర్ ,డి.ఎస్.ఓ.రాజా రఘువీర్ ,డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి , సిపిఓ భారతి ,డి.ఎస్.డి.ఓ భూపతి రావు ,ఆర్.టి.సి.జెడ్ ఎమ్ శ్రీనివాసులు , డిస్టిక్ రిజిస్ట్రార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేఎంసీ ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల ప్రతిభ



మనగళం, కర్నూలు సిటీ : ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల సదస్సు "ఎపిఆర్ఏ స్కాను యందు కర్నూల్ మెడికల్ కాలేజీ ప్లాస్టిక్ సర్జరీ విభాగము వైద్యులు కీలక అంశాలపై పేపర్ ప్రజెంటేషన్ తో ముందు వరసలో నిలిచారు. దీంతో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ నరసమ్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో కేఎంసీ ప్లాస్టిక్ సర్జరీ విభాగపు అధిపతి డాక్టర్ మంజుల భాయ్ చైర్ పర్సన్ గా వ్యవహరించడమే కాక " కాస్మెటిక్ బ్రెస్ట్ సర్జరీ" పై 145 మంది రోగుల పై పరిశోధన చేసి పేపర్ ప్రజెంటేషన్ చేయడం జరిగింది. సెకండ్ ఇయర్ పీజీ విద్యార్థి డాక్టర్ అఖిల "మాండీ బుల్ ఫ్రాక్చరు, "పోస్ట్ సిఏజిబిజి స్టైనల్ డిఫెక్ట్ రీ కన్స్ట్రక్షన్ అండర్ రీజినల్ అనస్థీషియా" పై 232 మంది రోగుల పై పరిశోధన చేసి పేపర్ ప్రజెంటేషన్ చేయడం జరిగింది. రాష్ట్రస్థాయి సదస్సులో మంచి క్రిటికల్ అంశాలపై ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు పేపర్ ప్రజెంటేషన్ చేయడం మంచి ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో సిబ్బంది తక్కువ వున్నా ప్రతి నెల అత్యధిక సంఖ్యలో రోగులకు సేవలు అందిస్తూ అనేక క్లిష్టమైన కేసుల విషయంలో కూడా మంచి ఫలితాలను సాధిస్తున్నారని, తద్వారా పేద ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ ఆనంద్ బాబు, ప్లాస్టిక్ సర్జరీ బాగాధిపతి డాక్టర్ మంజులాబాయి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా బ్యానర్లు అతికిస్తే చర్యలు

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
– ప్రకటన ఏజెన్సీలు లైసెన్స్ తీసుకోవాలి
– మొండి బకాయిలను త్వరితగతిన చెల్లించాలి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలోని కూడళ్ళు, రహదారులు, గోడలు ఇతరత్రా ప్రదేశాల్లో అనుమతి లేకుండా బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, డిజిటల్ హోర్డింగులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ప్రకటన ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన 253వ జీవో మార్గదర్శకాలను కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.అబశ్రీశ్రీ. పర్యావరణ, సుందరీకరణనల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తీసుకుంటున్న చర్యలకు అందరూ సహకరించాలని కోరారు. ఇకపై సాధారణ, డిజిటల్ హోర్డింగుల ఏర్పాటు చేసే వ్యక్తులు, సంస్థలు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాటు తాత్కాలిక లైసెన్స్ కోసం రూ.20 వేలు, శాశ్వత లైసెన్స్‌కు రూ.60 వేలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తాత్కాలిక లైసెన్స్ కలిగిన సంస్థలు,వ్యక్తులు 10 హోర్డింగులు, శాశ్వత లైసెన్స్ తీసుకున్న వ్యక్తులు,సంస్థలు అపరిమిత హోర్డింగులు ఏర్పాటు చేసుకోవచ్చుని, లైసెన్స్ ప్రక్రియ తర్వాత ప్రతి హోర్డింగ్‌కి ప్రతి ఏటా ప్రత్యేక ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ గోడలపై పెయింటింగ్‌ను అనుమతిఅబశ్రీశ్రీతో పాటు కార్పొరేషన్ ఇచ్చే మార్గదర్శకాలకు లోబడి వేయాలని పేర్కొన్నారు. నగర సుందరీకరణ, పర్యావరణాన్ని దృష్టిలో ఎక్కడబడితే అక్కడ బ్యానర్లు, పోస్టర్లు అతికిస్తే రూ.30 వేల వరకు జరిమానాతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రింటింగ్ సంస్థలు అనుమతి కలిగిన సంస్థలు, వ్యక్తులకే బ్యానర్లు ప్రింట్ ఇస్తారని తెలిపారు. ప్రకటన ఏజెన్సీలు చర్యలు తీసుకునేంత వరకు వేచి ఉండకుండా వెంటనే బకాయిలను చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీ వెంకటరమణ, ఎస్ఐ తిమ్మయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ఇంస్పెక్టర్ దివాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## నేషనల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అప్రిసియేషన్ డే

సమాజంలో మనం ప్రశాంతంగా జీవిస్తున్నామంటే, దాని వెనుక కనిపించని ఒక నిరంతర పోరాటం ఉంది. రాత్రి పగలు తేడా లేకుండా, ఎండా వానా పట్టించుకోకుండా, పండుగలుఉపర్వదినాలు కుటుంబంతో గడపకుండా విధి నిర్వహణలో నిలబడే పోలీస్, భద్రతా సిబ్బంది ఆ పోరాటానికి ముందు వరుసలో ఉంటారు. అలాంటి చట్ట అమలు దళాల సేవలను గుర్తిస్తూ, వారి త్యాగాలకు కృతజ్ఞతలు తెలిపే దినంగా కొన్ని దేశాల్లో జనవరి 9న నేషనల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అప్రిసియేషన్ డేను నిర్వహించడం వెనుక ఒక లోతైన సందేశం ఉంది.

పోలీస్ వ్యవస్థను మనం ఎక్కువగా నేరాలు, అరెస్టులు, శిక్షల కోణంలోనే చూస్తుంటాం. కానీ వారి పాత్ర అక్కడితో ముగియదు. రోడ్డు ప్రమాదాల్లో సహాయం, ప్రకృతి విపత్తుల సమయంలో రక్షణ చర్యలు, అల్లర్లు, ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు శాంతి స్థాపన, మహిళలుఉపిల్లల రక్షణ, ప్రజలకు భద్రతా భావం కలిగించడయిఇవన్నీ పోలీస్ విధుల్లో భాగమే. ఈ విస్తృత బాధ్యతలను నిర్వహించడంలో వారు ఎదుర్కొనే ఒత్తిడి సామాన్యంగా కనిపించదు.

చట్టం అమలు చేసే సిబ్బంది వ్యక్తిగత జీవితాలు కూడా ఎన్నో త్యాగాలతో నిండి ఉంటాయి. విధి కారణంగా కుటుంబానికి దూరంగా ఉండటం, ప్రాణాపాయ పరిస్థితుల్లో పనిచేయడం, సమాజం నుంచి వచ్చే విమర్శలను మౌనంగా భరించడయిఇవి వారి నిత్య అనుభవాలు. ఒక తప్పు జరిగితే వ్యవస్థ మొత్తాన్ని దోషిగా ముద్ర వేసే ధోరణి ఉంటుంది. కానీ రోజూ లక్షలాది మంది సిబ్బంది నిజాయితీగా, బాధ్యతతో చేస్తున్న సేవలు అరుదుగా చర్చకు వస్తాయి.

నేషనల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అప్రిసియేషన్ డే ఈ విస్మరణపై ప్రశ్న వేస్తుంది. విమర్శ అవసరమే, జవాబుదారీతనం కూడా అవసరమే. కానీ అదే సమయంలో మంచి పనిని గుర్తించే సంస్కృతి కూడా సమాజంలో ఉండాలి. చట్టం కాపాడే వారు కూడా మనలాంటి మనుషులేనని, వారు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ రోజు గుర్తు చేస్తుంది.

ప్రజలుఉపోలీస్ మధ్య సంబంధం పరస్పర విశ్వాసంపై ఆధారపడాలి. భయం మీద కాదు. పోలీస్ వ్యవస్థ ప్రజలకు దగ్గరగా ఉన్నప్పుడే చట్టపాలన బలపడుతుంది. ప్రజల సహకారం లేకుండా నేరాలను అరికట్టడం సాధ్యం కాదు. అదే విధంగా, ప్రజల హక్కులను గౌరవించే పోలీస్ వ్యవస్థ లేకుండా ప్రజాస్వామ్యం సజావుగా నడవదు. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై కూడా ఉంది.

ఈ దినం సందర్భంగా కేవలం ప్రశంసా కార్యక్రమాలతో సరిపెట్టకూడదు. పోలీస్ సిబ్బంది పని పరిస్థితులు, పని గంటలు, మానసిక ఆరోగ్యం, కుటుంబ సంక్షమం వంటి అంశాలపై విధానపరమైన చర్చ జరగాలి. సరైన శిక్షణ, ఆధునిక సాంకేతికత, మానవీయ దృష్టితో కూడిన వ్యవస్థ ఏర్పడితేనే పోలీస్ వ్యవస్థ మరింత బలపడుతుంది. అప్పుడు మాత్రమే ప్రజలు కూడా గౌరవంతో పోలీస్‌ను చూస్తారు.

నేషనల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అప్రిసియేషన్ డే ఒక ప్రతీక మాత్రమే. ఇది ఒకరోజు కృతజ్ఞతలు చెప్పి మర్చిపోయే సందర్భం కాదు. చట్టం అమలు చేసే వారిని అర్థం చేసుకోవడం, అవసరమైన చోట ప్రశ్నించడం, మంచి పనికి గౌరవించడయిఈ మూడు కలిసి నడిచినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది. శాంతి భద్రతల వెనుక ఉన్న నిశ్శబ్ద సేవలను గుర్తించే మనసే ఈ దినం అసలైన సారాంశం.సమాజంలో మనం ప్రశాంతంగా జీవిస్తున్నామంటే, దాని వెనుక కనిపించని ఒక నిరంతర పోరాటం ఉంది. రాత్రి పగలు తేడా లేకుండా, ఎండా వానా పట్టించుకోకుండా, పండుగలుఉపర్వదినాలు కుటుంబంతో గడపకుండా విధి నిర్వహణలో నిలబడే పోలీస్, భద్రతా సిబ్బంది ఆ పోరాటానికి ముందు వరుసలో ఉంటారు. అలాంటి చట్ట అమలు దళాల సేవలను గుర్తిస్తూ, వారి త్యాగాలకు కృతజ్ఞతలు తెలిపే దినంగా కొన్ని దేశాల్లో జనవరి 9న నేషనల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అప్రిసియేషన్ డేను నిర్వహించడం వెనుక ఒక లోతైన సందేశం ఉంది.

పోలీస్ వ్యవస్థను మనం ఎక్కువగా నేరాలు, అరెస్టులు, శిక్షల కోణంలోనే చూస్తుంటాం. కానీ వారి పాత్ర అక్కడితో ముగియదు. రోడ్డు ప్రమాదాల్లో సహాయం, ప్రకృతి విపత్తుల సమయంలో రక్షణ చర్యలు, అల్లర్లు, ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు శాంతి స్థాపన, మహిళలుఉపిల్లల రక్షణ, ప్రజలకు భద్రతా భావం కలిగించడయిఇవన్నీ పోలీస్ విధుల్లో భాగమే. ఈ విస్తృత బాధ్యతలను నిర్వహించడంలో వారు ఎదుర్కొనే ఒత్తిడి సామాన్యంగా కనిపించదు.

చట్టం అమలు చేసే సిబ్బంది వ్యక్తిగత జీవితాలు కూడా ఎన్నో త్యాగాలతో నిండి ఉంటాయి. విధి కారణంగా కుటుంబానికి దూరంగా ఉండటం, ప్రాణాపాయ పరిస్థితుల్లో పనిచేయడం, సమాజం నుంచి వచ్చే విమర్శలను మౌనంగా భరించడయిఇవి వారి నిత్య అనుభవాలు. ఒక తప్పు జరిగితే వ్యవస్థ మొత్తాన్ని దోషిగా ముద్ర వేసే ధోరణి ఉంటుంది. కానీ రోజూ లక్షలాది మంది సిబ్బంది నిజాయితీగా, బాధ్యతతో చేస్తున్న సేవలు అరుదుగా చర్చకు వస్తాయి.

నేషనల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అప్రిసియేషన్ డే ఈ విస్మరణపై ప్రశ్న వేస్తుంది. విమర్శ అవసరమే, జవాబుదారీతనం కూడా అవసరమే. కానీ అదే సమయంలో మంచి పనిని గుర్తించే సంస్కృతి కూడా సమాజంలో ఉండాలి. చట్టం కాపాడే వారు కూడా మనలాంటి మనుషులేనని, వారు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ రోజు గుర్తు చేస్తుంది.

ప్రజలుఉపోలీస్ మధ్య సంబంధం పరస్పర విశ్వాసంపై ఆధారపడాలి. భయం మీద కాదు. పోలీస్ వ్యవస్థ ప్రజలకు దగ్గరగా ఉన్నప్పుడే చట్టపాలన బలపడుతుంది. ప్రజల సహకారం లేకుండా నేరాలను అరికట్టడం సాధ్యం కాదు. అదే విధంగా, ప్రజల హక్కులను గౌరవించే పోలీస్ వ్యవస్థ లేకుండా ప్రజాస్వామ్యం సజావుగా నడవదు. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై కూడా ఉంది.

ఈ దినం సందర్భంగా కేవలం ప్రశంసా కార్యక్రమాలతో సరిపెట్టకూడదు. పోలీస్ సిబ్బంది పని పరిస్థితులు, పని గంటలు, మానసిక ఆరోగ్యం, కుటుంబ సంక్షమం వంటి అంశాలపై విధానపరమైన చర్చ జరగాలి. సరైన శిక్షణ, ఆధునిక సాంకేతికత, మానవీయ దృష్టితో కూడిన వ్యవస్థ ఏర్పడితేనే పోలీస్ వ్యవస్థ మరింత బలపడుతుంది. అప్పుడు మాత్రమే ప్రజలు కూడా గౌరవంతో పోలీస్‌ను చూస్తారు.

నేషనల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అప్రిసియేషన్ డే ఒక ప్రతీక మాత్రమే. ఇది ఒకరోజు కృతజ్ఞతలు చెప్పి మర్చిపోయే సందర్భం కాదు. చట్టం అమలు చేసే వారిని అర్థం చేసుకోవడం, అవసరమైన చోట ప్రశ్నించడం, మంచి పనికి గౌరవించడయిఈ మూడు కలిసి నడిచినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది. శాంతి భద్రతల వెనుక ఉన్న నిశ్శబ్ద సేవలను గుర్తించే మనసే ఈ దినం అసలైన సారాంశం.

# యాగంటి స్వామి దీక్ష స్వీకరించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి





మనగళం, బనగానపల్లె : బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర స్వామిని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, కుమారుడు కాటసాని శివ నరసింహారెడ్డితో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాటసాని దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు కాటసాని ఆలయ మర్యాదలతో సత్కరించారు.

# ఐదవ రోజుకు చేరిన ఎమ్మిగనూరు జిల్లా దీక్షలు

మనగళం, ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రధాన కూడలిలో ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. ఎమ్మిగనూరు ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మిగనూరు జిల్లా సాధనకు మద్దతు తెలుపుతూ ఉంటే రాజకీయ ప్రజా ప్రతినిధులు మాత్రం స్పందించడం లేదని జేఏసీ నాయకులు ధ్వజమెత్తారు. ఎమ్మిగనూరు రాజకీయ ప్రజా ప్రతినిధులు తక్షణమే ఎమ్మిగనూరు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు ప్రజలను కేవలం ఓట్లకు సీట్లకు మాత్రమే కావాలనుకుంటే రాబోయే రోజుల్లో రాజకీయ నాయకుల పరిస్థితి వేరే లా ఉంటుందని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ముఖ్యంగా వైసీపీ నాయకులు ఎమ్మిగనూరు ప్రజల మీద ఉండే నమ్మకాన్ని నిరూపించుకోవాలని, ఆదోని జిల్లాకు మద్దతు తెలిపి అడ్డుపడింది మీ పార్టీ నే అని విమర్శించారు. గత మీ ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజనలో రాయలసీమ ప్రాంతాన్ని మరిచి ఈ పశ్చిమ ప్రాంతంపై కక్ష కట్టి ఆదోని ని జిల్లా చేయలేదని మరి ఇప్పుడు ప్రస్తుతం రాజకీయ లబ్ధి కోసం ఉనికి కోసం వందల వాహనాలతో వెళ్లి మద్దతు ఇవ్వడం చాలా హాస్యాస్పదమని దుయ్యబట్టారు. ఇప్పుడు ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్ష కోరిక మేరకు ఎమ్మిగనూరు జిల్లాకు మీ సంపూర్ణమైన



మద్దతు ఉందా లేదా అనేది ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్ రాజోలప్ప రాము పరమేష్ ఓబులేషు పేటయ్య గోవిందమ్మ రఘు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపు

మన గళండోన్ పట్టణంలో ఈరోజు బుధవారంనియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు కోరుతూ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం చివరి రోజు సందర్భంగా పట్టణ పురవీధుల గుండా సీతారాముల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేకంగా పాల్గొని భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమం





మనగలం:సున్నిపెంట : స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం)ను పురస్కరించుకుని సున్నిపెంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీఉవిద్యార్థులకు స్వామి వివేకానందుని జీవితం, ఆయన సందేశాలు అనే అంశంపై వ్యాస రచన పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ (1, 2, 3) స్థానాలకు బహుమతులు



అందజేయడం జరిగింది. అలాగే మంచి ప్రతిభ కనబరిచిన ఇతర విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పద్మావతి గారి ఆధ్వర్యంలో, అధ్యాపక బృందం సంపూర్ణ సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సమితి సభ్యులు శ్రీ చెన్నకేశవులు ,శ్రీ సత్యనారాయణ, శ్రీ పూల చంద్రశేఖర్ ,శ్రీ నాగభూషణం పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మోటివేషనల్ స్పీకర్ శ్రీ శివ ప్రదీప్ గారు విద్యార్థులకు మోటివేషన్, పరీక్షలకు ఎలా సిద్ధపడాలి, ఏకాగ్రతను ఎలా పెంపొందించుకోవాలి (నశీష్ శీ ×ఎజూతీశీజవ జశీఅఎవశ్‌తీఫ్‌ఱశీఅ) వంటి అంశాలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. అలాగే స్వామి వివేకానందుని ఆదర్శాలు యువత జీవితంలో ఎంత ముఖ్యమో వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పద్మావతి గారు మాట్లాడుతూ, "స్వామి వివేకానందుని బోధనలు యువతకు దిశానిర్దేశం చేస్తాయి. ఆత్మవిశ్వాసంతో, క్రమశిక్షణతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి విజయాన్ని అందుకోగలడు" అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పోటీ తత్వం, స్వామి వివేకానందుని ఆలోచనలపై అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ముందుండాలి

**– వీబీఉజీ రామ్ జీ ద్వారా ఉపాధి, జీవనోపాధి కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి – ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మన్ లంకా దినకర్**



మనగళం, నంద్యాల : స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాల సాధనకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వికసిత్ భారత్ – స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి లంకా దినకర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. వీబీ–జీ రామ్ జీ, వైద్య–ఆరోగ్యం, విద్య, జల్ జీవన్ మిషన్, అమృత్ 1.0 అండ్ 2.0, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాల సాధనకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య, విద్యా రంగాల్లో స్పష్టమైన ఫలితాలు రావాలన్నారు. 2019ఉ24 మధ్య ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ ఎంటైటిల్మెంట్, వాస్తవ వ్యయం మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని, లేబర్ వేతనాలు 100 శాతం వినియోగించినట్లు చూపడంలో అనుమానాలు ఉన్నాయని ఛైర్మన్ తెలిపారు. కేవైసీ తర్వాత తగ్గిన లబ్ధిదారులపై స్పష్టత తీసుకురావాలని, అవకతవకలను అరికట్టి నిజమైన కూలీలకు న్యాయం చేయాలని ఆదేశించామన్నారు. పని దినాలు 100 నుండి 125కి పెంపు, రైతులకు 60 రోజుల మినహాయింపు అనంతరం మొత్తం 185 రోజులు కూలి లభించేలా కేంద్రం తీసుకొచ్చిన వీబీఉజీ రామ్ జీ ద్వారా నంద్యాల జిల్లాకు అధిక నిధులు రాబట్టేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జిల్లాలో 100 శాతం ప్రసవాలు ఆసుపత్రులలోనే జరుగుతున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ఉడిసెంబర్ మధ్య 21,481 మంది శిశువులు జన్మించారు. జననీ సురక్ష యోజన (జేఎస్ వై, సుఖీభవ ద్వారా 3,125 మంది గర్భిణులకు రూ. 29.03 లక్షలు, జననీ శిశు సంరక్ష కార్యక్రమం (జెఎస్ఎస్ కే) కింద రూ. 18.55 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్ బీఎస్ కే) కింద 2,86,324 మందిలో 2,51,964 మందికి స్క్రీనింగ్ పూర్తి చేసి, 7,267 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించి చికిత్స అందిస్తున్నారు. ఆర్కెఎస్కె ద్వారా 41,255 మంది కిశోరఉకిశోరీలను కవర్ చేస్తున్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 1.50 లక్షలకు పైగా వైద్య సేవలు అందించామని తెలిపారు. 108 (30), 104 (34), 102 (19) వాహనాల ద్వారా సేవలు కొనసాగుతున్నాయని, రెస్పాన్స్ టైమ్ తగ్గించేందుకు నిరంతర పర్యవేక్షణ అవసరమని సూచించారు. తల్లికి వందనం పథకం కింద జిల్లాలో 2.49 లక్షల మంది విద్యార్థులకు రూ. 325 కోట్లు అందిస్తున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా 1.39 లక్షల విద్యార్థులకు నోటుపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు, ఇతర మౌలిక సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 221 మోడల్ ప్రాథమిక పాఠశాలలు, 44 పీఎం శ్రీ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయి. పీఎం శ్రీ పథకం కింద రూ. 6.47 కోట్లు మంజూరు కాగా, రూ. 3.21 కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తయ్యాయని, మిగిలినవి మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజనం ఉ పీఎం పోషణ్ కింద జిల్లాలోని 1,354 పాఠశాలల్లో 1.24 లక్షల విద్యార్థుల్లో 1.15 లక్షల మందికి వారంలో ఐదు రోజులు కోడి గుడ్డుతో పౌష్టికాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సురక్షత తాగునీరు స్వర్ణాంధ్ర సాధనలో కీలకమని పేర్కొంటూ, నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 1.0 పనులు పూర్తికావస్తున్నాయని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అమృత్ 2.0 ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులోనూ వేగం పెంచాలని సూచించారు.

## డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

**– నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



మనగళం, నంద్యాల : డ్రగ్స్ చాలా ప్రమాదకరమని, ప్రతిఒక్కరూ డ్రగ్స్ కు దూరంగా ఉండాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచించారు. నందికొట్కూరు పట్టణంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కల్యాణ మండపం(ఆల్వాల సత్రం )లో ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం లీవ్ డ్రగ్స్ – సేవ్ లైఫ్ అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణకు కొరకు విద్యార్థులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ యువత, విద్యార్థులు చెడు మార్గంలో పయనిస్తే వారితో పాటు వారి కుటుంబ తీవ్రంగా నష్టపోతుందన్నారు. సమాజంలో గౌరవంగా నిలిచి జీవించేందుకు యువత పోటీపడాలని, డ్రగ్స్, మారకద్రవ్యా ల నివారణకు యువత నడుం బగించాలనీ పిలుపు నిచ్చారు. నందికొట్కూరు సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఈగల్ టీమ్ సభ్యులు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాల, చట్టాల గురుంచి వివరించారు. ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు తురకా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎన్ టైమ్స్ అధినేత షేక్ నిజామ్ మాట్లాడుతూ మా వంతుగా సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతో డ్రగ్స్ గురించి అవగాహన చేస్తున్నామన్నారు. మంచి కార్యక్రమం ఏర్పాటుకు కృషి చేసిన ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజును ఎంపీ శబరి అభినందించారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు రఘురామిరెడ్డి, కౌన్సిలర్ లాలు, టీడీపీ యూత్ నాయకులు ఎన్ ఎం జె అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు

**– గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప**




మనగళం, మహానంది : నంద్యాల జిల్లా మహానంది గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు రోజుల క్రితం 9వ తరగతి చదువుతున్న విజయ్ అనే విద్యార్థి పాఠశాల ఆవరణలో ఉన్న ఇనుప కడ్డీ తలకు గుచ్చుకోవడంతో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటన పూర్తిగా సంబంధిత అధికారుల నిర్లక్ష్యమేనని, కనీస బాధ్యత కూడా పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదం సంభవించిందని అసహనం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు మాత్రమే కాకుండా, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. కుళ్ళి పోయిన టమోటాలు, క్యారెట్లు, ఉల్లిగడ్డలు కనిపించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా గిరిజన పిల్లలకు పెడుతున్న ఆహారం? అని అధికారులను ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకునే నేరమని మండిపడ్డారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, సంక్షమం విషయంలో ఎలాంటి అలసత్వం చూపినా, అది చిన్న అధికారి అయినా, పెద్ద అధికారి అయినా సరే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతమైతే, ఏపీ ఎస్టీ కమిషన్ నేరుగా జోక్యం చేసుకొని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, జిల్లా అధ్యక్షులు రామరాజు, సుగాలె హక్కులు పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుండాల నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న, మాజీ జెడ్పీటిసి సభ్యురాలు నారాయణమ్మ, గిరిజన నాయకులు వెంకటేష్, లోక్ నాయక్ , అంజి నాయక్, రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన, ఎమ్మెల్యే వీరుపాక్ష సోదరుడు శ్రీరాములు.



( ఆలూరు మనగళం ): ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం గ్రామంలో గుమ్మనూరు లాలెప్ప సతీమణి సుశీలమ్మ ఆనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఆలూరు ఏమ్మెల్యే బుసినే విరుపాక్ష సోదరుడు బుసినే శ్రీరాములు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు హార్పించారు. గుమ్మనూరు లాలెప్ప కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీర్ అభిమానులు పాల్గొనారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బోజ్జమ్మ.



( ఆలూరు మనగళం ): ఆలూరు నియోజకవర్గం, దేవనకొండ మండలం, జిల్లేడుబుడకల గ్రామానికి చెందిన హెూటల్ మాబుపీరా కుమారుని వివాహానికి కార్యక్రమానికి ముఖ్య అధితులుగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు బొజ్జమ్మ అభిమానులు



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## దత్తాత్రేయ స్వామి వారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (08.01.2026) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహా గణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయ స్వామి వారికి పంచా మృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షనికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురు చరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాద వల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాద వల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహ సరస్వతి స్వామిగా దత్తాత్రేయ స్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళ గంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## ఆదోనిను జిల్లాగా ప్రకటించాలి

– దీక్షల్లో కూర్చున్న హత్తిబెలగల్ ఎమ్మార్పీఎస్ నాయకులు.




(ఆలూరు మనగళం): ఆదోని ను జిల్లాల ప్రకటించే వరకు పోరాటం ఆగేది లేదని ఆలూరు జెఏసి నాయకులు కత్తి రామాంజినేయులు, భూపేష్, ఎల్లప్ప, పూల రామాంజినేయులు తేల్చి చెప్పారు. స్థానిక పాత బస్టాండ్ లో ఆదోని జిల్లా కోసం నిర్వహిస్తున్న రిలే దీక్షలు గురువారం 28 రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ఆలూరు మండలం హత్తిబెలగల్ ఎమ్మార్పీఎస్ యువకులు ఈరన్న, భారత్ కుమార్, విజయ్, రామాంజీని, రాజశేఖర్, ప్రతాప్, నాగప్ప, అంజి, బాబు, నరసప్ప, మనోజ్ కూర్చున్నారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం 5 నియోజకవర్గల ప్రజల ఆకాంక్షను పరిగణలోకి తీసుకుని ఆదోనిను జిల్లాగా ప్రకటించాలన్నారు.

## కేజీ ఎంతో తెలిస్తే షాక్

హైదరాబాద్ ,మనగళం : సంక్రాంతి పండగ సమయం దగ్గర పడటంతో తెలుగు రాష్ట్రాల్లో నాటుకోళ్ల ధరలు ఊహించని స్థాయికి చేరాయి. సాధారణ రోజుల్లో కేజీ వెయ్యి వరకు ఉండే నాటుకోడి ధర పండగ డిమాండ్‌తో ఇప్పుడు ఏకంగా 2000 నుంచి 2500 వరకు పలుకుతోంది. పండగ రోజుల్లో మాంసాహారం ఎక్కువగా వినియోగించడం, కనుమ రోజు గ్రామ దేవతలకు నాటుకోళ్లను మొక్కులుగా సమర్పించడం, అతిథులకు ప్రత్యేక వంటకాలు చేయడం వంటి సంప్రదాయాల వల్ల నాటుకోళ్లకు డిమాండ్ భారీగా పెరిగింది.

ఈసారి బాయిలర్ చికెన్ ధరలు కూడా భారీగా పెరగడంతో నాటుకోళ్లపై మరింత ఒత్తిడి పడింది. ఇప్పటికే బాయిలర్ చికెన్ కేజీ ధర 320కి చేరగా, పండగ సమయాల్లో ఇది 350 వరకు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. దీంతో ఆరోగ్యానికి మంచిదని భావించే నాటుకోడి మాంసం వైపు ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.

గ్రామాల్లోనే కాక పట్టణాల్లో కూడా నాటుకోడి ధరలు భారీగా పెరిగాయి. కొన్ని చోట్ల కేజీ 1500 వరకు పలుకుతుండగా, మంచి నాటుకోళ్ల కోసం ప్రజలు ఒకరినొకరు ఆరా తీస్తున్నారు. పుంజు కంటే పెట్టలకు ఎక్కువ డిమాండ్ కనిపిస్తోంది. పండగ రోజుల్లో నాటుకోడి మాంసం తినడం సంప్రదాయంగా మారడంతో ఈ ధరల పెరుగుదల తప్పదని వ్యాపారులు చెబుతున్నారు. మొత్తం మీద ఈ సంక్రాంతికి చికెన్ వంటకాలు చేయాలంటే జేబు బాగా ఖాళీ కావాల్సిందే అన్న పరిస్థితి నెలకొంది.

## అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం



మనగళం శ్రీశైలం : శ్రీ బి.శ్రీనివాసరావు, రాజమండ్రి, వారు ఈ రోజు (07.01.2026) అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,25,000/-లను శ్రీ బి.శివ రామ కృష్ణ ప్రసాద్, హైదరాబాద్, వారు విరాళం రూ. 1,25,000/-లను మరియు శ్రీ బి. వెంకట తిమ్మ రాజు రాజమండ్రి వారు విరాళం రూ. 1,25,000/-లను శ్రీమతి బి. హరిక రాజమండ్రి వారు విరాళం రూ. 1,25,000/-లను శ్రీమతి బి.సత్య వెంకట సీతాభవాని రాజమండ్రి వారు విరాళం రూ. 1,00,000/-లను శ్రీ బి.నీతిష్ కృష్ణ విరాళం రూ. 1,00,000/-లను శ్రీమతి బి. మానస, రాజమండ్రి వారు విరాళం రూ. 1,00,000/-లను శ్రీ బి.రామారావు రాజమండ్రి వారు విరాళం రూ. 1,00,000/-లను శ్రీ బి. తిమ్మరాజు రాజమండ్రి వారు విరాళం రూ. 1,00,000/-లను అన్న ప్రసాద వితరణ పథకానికి (ఒకే కుటుంబానికి చెందినవారు) మొత్తంగా విరాళం రూ. 10,00,000/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## సాంస్కృతిక కార్యక్రమాలు





మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమం లో భాగంగా) ఈరోజు (07.01.2026) శ్రీ ఎన్. వెంకట నారాయణ రెడ్డి, అనంతపురం వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండిఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహా గణపతి, మూషిక వాహన, హర హర శంభో, శివ తాండవం, ఓం నమ:శివాయ, అమ్మపరమేశ్వరి, శంభో..శివశంభో, అది అదిగో శ్రీశైలం మొదలైన పలు భక్తిగీతాలను, అష్టకాలను మొదలైన వాటిని ప్రసాద్, గోవిందు, వెంకట రామిరెడ్డి, రాజు, రంగనాథ్ తదితరులు ఆలాపించనున్నారు. కాగా శ్రీ స్వామి అమ్మ వార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## ఈ ఏడాది భారత వృద్ధిరేటు 7.4 శాతం.. ఎన్ఎస్ఓ అంచనా



న్యూఢిల్లీ 8 జనవరి 2026 మనగళం, 2026 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ వృద్ధిరేటు 7.4 శాతంగా ఉండొచ్చని జాతీయ గణాంకాల కార్యాలయం అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఈ ఏడాది మార్చి చివరితో ముగియనున్న నేపథ్యంలో, ముందుగా వెల్లడించిన అంచనాల కంటే వృద్ధి మరింత మెరుగ్గా ఉంటుందని ఎన్ఎస్ఓ స్పష్టం చేసింది. గతంలో ఈ వృద్ధి రేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్య ఉంటుందని అంచనా వేయగా, తాజా పరిణామాలతో ఆర్థిక పరిస్థితి బలపడినట్లు తెలిపింది.భారత ప్రభుత్వం ప్రతిపాదించిన వార్షిక వృద్ధి లక్ష్యం 8.0 శాతంగా ఉండగా, ప్రస్తుత అంచనాలు ఆ దిశగానే సాగుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు 6.5 శాతంగా నమోదైన సంగతి తెలిసిందే. తాజా అంచనాల్లో సేవారంగం ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు ఎన్ఎస్ఓ వివరించింది. ఈ రంగంలో సగటున 7.3 శాతం వృద్ధి ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, వృత్తి సేవలు, ప్రజాపాలన, రక్షణ తదితర రంగాల్లో దాదాపు 9.9 శాతం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.తయారీ, నిర్మాణ రంగాల్లోనూ స్థిరమైన పురోగతి కనిపిస్తుందని, వీటిలో సుమారు 7.0 శాతం వృద్ధి ఉండొచ్చని తెలిపింది. మరోవైపు వ్యవసాయ రంగంలో మాత్రం వృద్ధి కొంత పరిమితంగా ఉండి 3.1 శాతానికి చేరవచ్చని పేర్కొంది. ఆదాయపు పన్ను మినహాయింపులు, పన్ను విధానాల్లో మార్పులు, కేంద్ర బ్యాంకు మద్దతు వంటి ప్రభుత్వ చర్యలు దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పడుతున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## జిడ్డు చర్మం విషయంలో చింత ఎందుకు.? ఈ చిట్కాలతో సమస్యకు చెక్..



హైదరాబాద్ , మన గళం : **ఆరోగ్యం :** వర్షాకాలంలో ఆయిల్ స్కిన్‌తో బాధపడేవారు, మొటిమల సమస్యను కూడా ఎదుర్కోవలసి ఉంటుంది. ఒక గంట పాటు బయటకు వెళ్లినా చర్మం వెంటనే జిడ్డుగా మారి, నల్లగా కనిపిస్తుంది. అందుకే చాలా మంది ఈ కాలంలో మాయిశ్చరైజర్‌ని ఉపయోగించరు. జిడ్డు చర్మం ఉన్నవారు మాయిశ్చరైజర్ వాడకపోవడం మంచిదని అనుకుంటారు. కానీ ఇది అపోహ మాత్రమే. నిజానికి.. అన్ని చర్మ రకాల వారికీ మాయిశ్చరైజర్ అవసరం. చర్మాన్ని శుభ్రం చేసుకున్న తర్వాత తప్పనిసరిగా టోనర్, మాయిశ్చరైజర్ వాడాలి. సరైన మాయిశ్చరైజర్‌ని ఎంచుకోకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఆయిల్ స్కిన్ ఉన్నవారు ఎలాంటి మాయిశ్చరైజర్‌ను ఉపయోగించాలంటే..

జిడ్డు చర్మం ఉన్నవారు మాయిశ్చరైజర్ వాడకపోవడం మంచిదని అనుకుంటారు. కానీ ఇది అపోహ మాత్రమే. నిజానికి.. అన్ని చర్మ రకాల వారికీ మాయిశ్చరైజర్ అవసరం. చర్మాన్ని శుభ్రం చేసుకున్న తర్వాత తప్పనిసరిగా టోనర్, మాయిశ్చరైజర్ వాడాలి. ఎందుకంటే స్కిన్ హైడ్రేషన్‌గా ఉండాలంటే మాయిశ్చరైజర్ చాలా అవసరం. అయితే మాయిశ్చరైజర్స్ వాడితే ముఖం మరింత జిడ్డుగా తయారవుతుందని అనుకుంటారు. సరైన మాయిశ్చరైజర్‌ని ఎంచుకోకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఆయిల్ స్కిన్ ఉన్నవారు ఎలాంటి మాయిశ్చరైజర్‌ను ఉపయోగించాలంటే..నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ను ఎంచుకోవాలి. ఇది మీ చర్మాన్ని జిడ్డుగా మార్చదు. చర్మాన్ని ఎల్లప్పుడు తేమగా ఉంచుతుంది. ఎన్నో ఫేమస్ బ్రాండ్లకు సంబంధించిన నూనె లేని మాయిశ్చరైజర్లు ప్రస్తుతం మార్కెట్లలో అందుబాటులో ఉన్నాయి. ఇవి చర్మం అదనపు నూనెను గ్రహించేలా చేస్తాయి. ఈ ఆయిల్ ఫ్రీ మాయిశ్చరైజర్ మొటిమలను కూడా అదుపులో ఉంచుతుంది.అదేవిధంగా.. లాక్టిక్ ఆమ్లం/ గ్లైకోలిక్ ఆమ్లం జిడ్డు చర్మానికి చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది. వాస్తవానికివి నీటి ఆధారిత ఆల్ఫా హైడ్రాక్సీ ఆమ్లాలు. ఇవి తేమను నిలుపుకోవటానికి, చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి సహాయపడతాయి. మీరు ఇలాంటి వాటిని మాయిశ్చరైజర్‌గా ఉపయోగించవచ్చు. జిడ్డు చర్మంతో బాధపడేవారు విటమిన్ సి సీరమ్‌ను కూడా ఉపయోగించవచ్చు. ఇది మీ చర్మానికి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. అలాగే ఇది మొటిమల సమస్యలను తగ్గించి చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. విటమిన్ సి సీరమ్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది.

# ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ గా బాలాజీ నామినేషన్

**- సెక్రటరీ పద్మలతకు నామినే షన్ పత్రాలు అందజేసిన బాలాజీ - మద్దతుగా వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన న్యాయవాదులు**

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎలక్షన్ లో మెంబర్ గా పోటీ చేస్తున్న ఏపీ హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ బాలాజీ యలమంజుల జీపీ హైకోర్టు నామినే షన్ బుధవారం అట్టహాసంగా సాగింది. యలమంజుల నామినేషన్ కార్యక్రమానికి నెల్లూరు, కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూర్, భీమవరం, విజయవాడ తదితర జిల్లా ల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున్న తరలి వచ్చారు. బాలాజీకి మద్దతుగా న్యాయవాదులు పెద్దఎత్తున తరలిరావడంతో హైకోర్టు ప్రాంగణం సందడిగా మారింది. న్యాయవాదులతో కలిసి బాలాజీ యలమంజుల ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ ప్రాంగణంలోని బార్ కౌన్సిల్ ఆఫీస్ లో బార్ కౌన్సిల్ సెక్రటరీ పద్మలతకు నామినే షన్ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా బాలాజీ యలమంజుల మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని చెప్పారు. ప్రత్యేకించి అడ్వకేట్ భవన్ ను అమరావతి, కర్నూల్ లో ఏర్పాటుకు పోరాడుతానని హామీ ఇచ్చారు. రాబోయే ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎలక్షన్స్ లో నాయవాదులు అందరూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం బాలాజీ యలమంజుల ముందస్తు సంక్రాంతి సంబరాల విందును ఏర్పాటు చేశారు. హై కోర్ట్ జీపీ, ఏ జీపీలు, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్లు, పెద్ద ఎత్తున నాయవాదులు విందులో సంతోషంగా గడిపారు. అండగా ఉంటాం... మీ విజయం తథ్యం అంటూ న్యాయవాదులు బాలాజీ యలమంజులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో హైకోర్ట్ నాయవాదులు జి. రాజేంద్ర, నర్సింహులు పరిసే, చలపతి, కసిరావ్, నెల్లూరు జిల్లా నుండి హరినారాయణ(జీపీ), కేవీర్ నాయుడు, అనంతపురం నుండి విజయ, సుబన్న, కర్నూల్ నుండి కిరణ్, దానియేల్, శ్రీనాథ్ రెడ్డి, కడప నుంచి మనోహర్, నర్సింహా, చిత్తూరు నుండి నర్సింహులు, నాగరాజు, బీమవరం నుంచి శ్రీనవాసులు, విజయవాడ నుండి శ్రీనివాసులు తదితరు పాల్గొన్నారు.

















Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.